# Prof.G.Lokanadha Reddy Assumed charge as Dravidian University Vice-Chancellor on 05th September 2019

తేది: 05.09.2019

ద్రావిడ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జ్ (Full Additional Incharge) వైస్–ఛాన్సలర్‌గా ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు నియమితులయ్యారు. జీ.వో.ఆర్‌టి.నెం. 141 ప్రకారం వర్శిటీ వైస్–చాన్సలర్ (Full Additional Incharge)గా ఆచార్య జి.లోకనాథరెడ్డి గారిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ద్రావిడ విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ అండ్ హెచ్‌ఆర్‌డి శాఖలో ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు 05.09.2019న సాయంత్రం 4.25 గంటలకు వర్శిటీ వైస్–ఛాన్సలర్ పేషీలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.పెంచులయ్య గారు, పీఠాధిపతులు, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.




2019-9-5 16:10




2019-9-5 16:17

